మహిళలకు మిగిలింది వేదనే

- కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి కోతలు
- ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలంటూ గప్పాలు
- ప్రతీ మహిళకు 37,500 బాకీపడ్డ కాంగ్రెస్ సర్కారు
- ఏంచేశారని మహిళాశక్తి పేరిట ఉత్సవాలు ?: హరీశ్

కాంగ్రెస్ సర్కారు నిర్వాకంతో మహిళలు కోటీశ్వరులేమోగాని..అప్పులపాలయ్యే పరిస్థితి వచ్చింది. అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని మొదటి గ్యారెంటీగా హామీ ఇచ్చి మొదటికే మోసం చేసింది. రేవంత్ మాటలు కోటలు దాటితే చేతలు మాత్రం గడపదాటడం లేదనేది మరోసారి నిరూపితమైంది. మహాలక్ష్మి కింద ప్రతి మహిళకు బాకీపడ్డ రూ.37,500 ఎప్పుడు చెల్లిస్తరు? -హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 8 (నమస్తేతెలంగాణ): మహిళలను కోటీశ్వరులను చేస్తామని కోతలు కోసిన సీఎం రేవంత్‌రెడ్డి ఏడాదిన్నర ఇందిరమ్మ పాలనలో ఎడతెగని వేదనే మిగిల్చారని మాజీ మంత్రి హరీశ్ ధ్వజమెత్తారు. మహిళలను కోటీశ్వరులను చేయడం దేవుడెరుగు కనీసం లక్షాధికారులను కూడా చేయలేని చేతగాని సర్కారు ఇదని నిప్పులు చెరిగారు. ఏడాదిన్నరలో ఏం ఉద్ధరించారని మహిళాశక్తి పేరిట ఉత్సవాలు చేస్తున్నారని శనివారం ఎక్స్ వేదికగా నిలదీశారు. 6 గ్యారెంటీలు, 420 హామీలతో రేవంత్‌రెడ్డి సర్కారు అన్నివర్గాల ప్రజలను వంచించిన తరహాలోనే మహిళలను కూడా దారుణంగా మోసం చేసిందని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా మహిళా సాధికారత, స్వయం సమృద్ధి కోసం కేసీఆర్ తెచ్చిన పథకాలకు కూడా మంగళం పాడిందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, ఆరోగ్య లక్ష్మి, పింఛన్ల పెంపు ఏమయ్యాయని ప్రశ్నించారు. 'నాడు తగ్గిపోయిన కడుపు కోతలు నేడు తిరిగి మొదలైనయి.. పెరిగిన క్రైమ్‌రేటుతో ఆడబిడ్డలకు భద్రత కరువైంది. నోటిఫికేషన్లు రాక యువతుల ఉద్యోగాల కల సాకారం ప్రశ్నార్థకమైంది' అంటూ ఆందోళన వ్యక్తంచేశారు. మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు చేయకుండా కాలం వెళ్లదీసిన ప్రభుత్వం ఇప్పుడు ఏదో ఉద్ధరించినట్టు, మహిళలను కోటీశ్వరులను చేసినట్టు కోట్లు వెచ్చించి అబద్ధాలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని ఫైర్‌అయ్యారు. 'అభయహస్తం మ్యానిఫెస్టో ప్రకారం 18 ఏండ్లు పైబడి, చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్నా హామీ ఊసే మరిచారు..ఆడబిడ్డ పెండ్లికి రూ. లక్షతో పాటు తులంబంగారం పథకం జాడేలేకుండా పోయింది. మహిళా పారిశ్రామిక వేత్తల నైపుణ్యాభివృద్ధికి ఇవ్వాల్సిన నిధి పత్తాలేదు..డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాల ప్రస్తావనేలేదు..పుట్టిన ఆడబిడ్డకు ఆర్థిక సాయం అందించే పథకాన్ని పునరుద్ధరిస్తామని చెప్పిన మాటలకు విలువేలేదు.. అంగన్‌వాడీల వేతనాలను రూ.18,000కు పెంపు, ఈపీఎఫ్ పరిధిలోకి తెచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామన్న హామీ నీటి మూటలైంది.. ఆశా కార్యకర్తల వేతనాల పెంపుపై సర్కారుకు సోయేలేదు..' అంటూ హరీశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇచ్చిన హామీలను మరిచిన సర్కారు 'నవ్విపోదురు గాకా నాకేంటి సిగ్గు' అన్న చందంగా మహిళా దినోత్సవాలు ఆర్భాటంగా నిర్వహించడం రేవంత్ సర్కారుకే చెల్లిందని దెప్పిపొడిచారు. 'ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ కరువైంది. లైంగిక దాడులు, హత్యలు నిత్యకృత్యమయ్యాయి. మహిళలపై నేరాలు, మహిళా రైతుల బలవన్మరణాలు పెరిగిపోతున్నాయి. గురుకులాల్లో విద్యార్థినుల ఆత్మహత్యలు కలవరపాటుకు గురిచేస్తున్నాయి..' అంటూ ఆందోళన వ్యక్తంచేశారు. రేవంత్ పాలనలో మహిళల భద్రత మాటలకే పరిమితమైందని దుయ్యబట్టారు. ఈ సర్కారుకు మహిళల అభ్యున్నతిపై చిత్తశుద్ధి ఉంటే వారికి ఇచ్చిన హామీల అమలు తేదీలను ప్రకటించాలని, లేదంటే చేతగాదని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఏటా రూ.20 వేల కోట్లు చొప్పున ఐదేండ్లలో రూ.5 లక్షల వడ్డీలేని రుణాలిస్తామని ముఖ్యమంత్రి ఊదరగొట్టిండ్రు. ఈ ప్రభుత్వం మహిళలకు బకాయిపడ్డ రూ.5 వేల కోట్లు కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నది. ఏడాదిన్నరలో ఏం ఉద్ధరించారని మహిళాశక్తి పేరిట ఉత్సవాలు నిర్వహిస్తున్నరు? -హరీశ్‌రావు

అప్పులపై రేవంత్ శుద్ధ అబద్ధాలు

తెలంగాణ అప్పులు ఏడు లక్షల కోట్లని ముఖ్యమంత్రి పదేపదే శుద్ధ అబద్ధాలు చెప్తూ దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీసిందని తెలంగాణ ప్రతిష్ఠను దిగజార్చుతున్నారని హరీశ్ ధ్వజమెత్తారు. రాష్ట్ర రుణాలు రూ.4.17 లక్షల కోట్లేనని అసెంబ్లీ సాక్షిగా ఆధారాలతోపాటు ప్రజలకు వివరించానని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుతున్నా ఇంకెన్నాళ్లు అప్పులను సాకుగా చూపుతూ తప్పించుకు తిరుగుతారని నిలదీశారు. ఒక అబద్ధాన్ని వంద సార్లు చెప్పినంత మాత్రాన నిజమైపోదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అసత్య ప్రచారం చేయడం బాధాకరమని హరీశ్‌రావు పేర్కొన్నారు.

'ఉమెన్స్ డే' గ్రీన్ చాలెంజ్

ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ సంతోష్‌కుమార్

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వెంగళ్‌రావు పార్కులో నిర్వహించిన గ్రీన్‌ఇండియా చాలెంజ్ కార్యక్రమంలో మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిత తెలంగాణను కాంక్షిస్తూ ఈ ప్రత్యేకమైన రోజు మొక్కలు నాటడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన మహిళలకు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రీన్‌ఇండియా చాలెంజ్‌ను మరింత ముందుకు తీసుకెళ్లాలని సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు.

వృత్తిదారుల సంఖ్యకు ప్రామాణికమేది?

- దేశవ్యాప్తంగా 80 కోట్ల మంది లెక్కలే లేవు
- జాతీయస్థాయి జనగణనలో కులగణన చేపట్టాలి
- విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి
- బెంగళూరులో ఓబీసీ జాతీయ నేత శ్రీనివాస్‌గౌడ్

బెంగళూరులో జరిగిన ఓబీసీ సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): దేశంలో జంతువులకు ప్రామాణికమైన లెక్కలు ఉన్నాయని, ఇప్పటివరకు వివిధ కులాల వృత్తిదారులకు ప్రామాణికమైన లెక్కే లేదని ఓబీసీ జాతీయ సమాఖ్య ప్రధాన సలహాదారు, మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆవేదన వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా దాదాపు 80 కోట్ల జనాభా ఉన్న వృత్తిదారులకు ఇప్పటివరకు సరైన లెక్క లేదని, ఏ కులవృత్తి మీద ఆధారపడి ఎంత మంది బతుకుతున్నారనే విషయాలు తెలియడమే లేదని చెప్పారు. బెంగళూరులోని ప్యాలెస్ గ్రౌండ్‌లో నారాయణగురూ ట్రస్ట్, ఓబీసీ ఆర్గనైజేషన్స్ (బిలవా, నాడార్, బండారి, నాయక్, ఈడిగ, జైస్వాల్ తదితర సంఘాలు) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓబీసీ సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ ప్రసంగించారు. కులాలు, వృత్తులు, వారి ఆర్థిక, కుటుంబ, విద్య, ఉద్యోగాల వంటి అంశాల్లో నిర్దిష్టమైన సంఖ్య లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జనగణన చేస్తున్నారని, కులగణన చేపట్టడం లేదని చెప్పారు. అన్నిరకాల వృత్తిదారుల కుటుంబాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలని, ఆ జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయపరమైన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. తప్పుడు రిజర్వేషన్ల ప్రక్రియతో కొందరు మాత్రమే బాగుపడతారని చెప్పారు. ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

బిల్లులు ఇవ్వలేనోళ్లు ఒలింపిక్స్ నిర్వహిస్తరా?

సంచలనాల కోసం సీఎం గప్పాలు

- కాంట్రాక్టర్లు ధర్నా చేస్తే డిప్యూటీ సీఎం భట్టి ముఖం చూపించలేక పారిపోయారు
- పెండింగ్ బిల్లులు చెల్లించలేని అసమర్థ ప్రభుత్వం
- బీఆర్‌ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): చిన్నచిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు క్లియర్ చేయలేని రేవంత్‌రెడ్డి సర్కారు ఒలింపిక్స్‌ను నిర్వహిస్తదా? అని బీఆర్‌ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి నిలదీశారు. కాంట్రాక్టర్లకు, సర్పంచ్‌లకు, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు చెల్లించలేని అసమర్థ ప్రభుత్వమిదని మండిపడ్డారు. కాంట్రాక్టర్లు ధర్నా చేస్తే డిప్యూటీ సీఎం భట్టి మొహం చూపించలేక పారిపోయారని విమర్శించారు. 20 శాతం కమీషన్లు తీసుకుని బిల్లులు క్లియర్ చేస్తున్నారని ఆరోపించారు. ఒలింపిక్స్ నిర్వహణకు తొలుత దేశం సిద్ధం కావాలని, రాష్ట్రం కాదని, సంచలనాల కోసం సీఎం గప్పాలు కొడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఓ మీడియా చర్చా వేదికలో తన అవగాహనారాహిత్యాన్ని చాటుకున్నారని ఆరోపించారు. గత ఒలింపిక్స్ నిర్వహణకు లక్షన్నర కోట్లు ఖర్చు అయ్యిందని, అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఒలింపిక్స్ నిర్వహణ నుంచి పారిపోతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి జోకర్ మాటలు మాట్లాడి తెలంగాణ పరువు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మిస్ వరల్డ్ పోటీలకు, ఒలింపిక్స్ నిర్వహణకు అసలు సంబంధం ఉన్నదా? అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చినప్పుడు తమకు ఆర్థిక పరిస్థితి గురించి తెలుసని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు పరిస్థితి బాగా లేదని అంటున్నారని మండిపడ్డారు. నెలకు రూ.500 కోట్లు కూడా పెట్టుబడి వ్యయం చేసే పరిస్థితిలో లేమని సీఎం చెప్తున్నారని విమర్శించారు. మరోవైపు అహ్మదాబాద్ కన్నా హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాలు బాగున్నాయని, ఒలింపిక్స్ నిర్వహిస్తామని అంటున్నారని, సీఎం ఇలా తలాతోక లేకుండా మాట్లాడుతూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిస్‌వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నమని అంటున్న రేవంత్‌రెడ్డి.. ఫార్ములా- ఈ రేసును ఎందుకు తప్పుబట్టారని నిలదీశారు. సీఎం, మంత్రుల మాటలను చూస్తుంటే సుతి, మతి, గతి లేని ప్రభుత్వం ఉన్నట్టు అర్థమవుతున్నదని ఎద్దేవా చేశారు. సీఎం, మంత్రుల మధ్య సమన్వయం లేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి చెప్పినవి ఏవీ అమలు కావడం లేదని, మార్చి 1 నుంచి రేషన్‌కార్డుల పంపిణీ ఏమైందని నిలదీశారు. ముందు చిన్న కాంట్రాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, మాజీ సర్పంచ్‌లకు బిల్లులు ఇచ్చిన తర్వాత సీఎం వేరే పెద్ద విషయాలు మాట్లాడాలని హితవు పలికారు. మోదీ- రేవంత్ బడేభాయ్, చోటేభాయ్‌లా వ్యవహరిస్తూ బీఆర్‌ఎస్‌ను అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే ఎలా? అని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీల బంధం కొనసాగుతున్నదని ఆరోపించారు.

వర్గీకరణ అమలయ్యాకే గ్రూప్-1 ఫలితాలివ్వాలి

బీఆర్‌ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): ఎస్సీ వర్గీకరణ అమలయ్యాకే గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయాలని బీఆర్‌ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. జీవో-29తో ఇప్పటికే ఎస్సీ అభ్యర్థులు నష్టపోయారని, వర్గీకరణ అమలు చేయకుండా ఫలితాలు వెల్లడిస్తే మరోసారి తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్సీల్లో మాదిగ, ఇతర ఉపకులాలకు న్యాయం చేయాలని దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతున్నదని తెలిపారు. సుప్రీం కోర్టు సైతం ఎస్సీ వర్గీకరణ అమలుచేయాలని తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని, బీజేపీ పదేండ్లు కాలయాపన చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మాదిగలు, మాదిగ ఉపకులాలపై బీఆర్‌ఎస్ చిత్తశుద్ధితో పనిచేసిందని తెలిపారు. వర్గీకరణ చేయకుండా ఫలితాలు వెల్లడిస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించారు.

17న గౌడన్నల 'చలో హైదరాబాద్'

- నీరాకేఫ్ గౌడ కులస్థులకే ఇవ్వాలి
- ధ్వంసం చేసినవారిపై చర్యలేవి?
- స్పందించకపోతే లక్షలాదిగా తరలివచ్చి అసెంబ్లీ ముట్టడిస్తం
- నీరాకేఫ్‌లో గౌడ సంఘాల భేటీ, ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక

నెక్లెస్‌రోడ్‌లోని నీరాకేఫ్‌లో జరిగిన మీటింగ్‌లో అభివాదం చేస్తున్న గౌడ సంఘాల నేతలు

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): గౌడ కులస్థుల ఆత్మగౌరవం, గీత కార్మికులకు ఉపాధి, సంక్షేమమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నీరా కేఫ్‌ను గౌడన్నలకే కేటాయించాలని గౌడ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేఫ్‌ను ధ్వంసం చేసిన శంకర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ఈ నెల 17న 'గౌడన్నల చలో హైదరాబాద్' కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని నీరా కేఫ్‌లో శనివారం గౌడ సంఘాల నేతలు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా నీరా కేఫ్‌ను గౌడ కులస్థులకే ఇవ్వాలని గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్నగౌడ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సంక్షేమాన్ని నాశనం చేస్తున్నదని విమర్శించారు. తమ కులానికి సంబంధం లేని వారికి కాంట్రాక్ట్ ఇవ్వడాన్ని చూస్తే నీరా కేఫ్‌ను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలను లెక్కచేయని టూరిజం ఎండీని సస్పెండ్ చేయాలని గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు యలికట్టె విజయ్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బినామీ శంకర్‌రెడ్డితో కలిసి లోపాయికారి ఒప్పందం ప్రకారం మంత్రి ఆదేశాలను లెక్క చేయడం లేదని ఆరోపించారు. గీత కార్పొరేషన్ సంస్థకు నీరా కేఫ్ దక్కకుండా కుట్ర చేస్తూ శంకర్‌రెడ్డిని ప్రోత్సహిస్తున్నట్టు అనుమానం ఉన్నదని తెలిపారు. కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే విధంగా అతన్ని రెచ్చగొడుతున్నాడని చెప్పారు. బేషరతుగా గీత కార్పొరేషన్ సంస్థకు నిర్వహణ బాధ్యతలను అప్పగించాలని, లేనిపక్షంలో చలో హైదరాబాద్ నిర్వహించడంతో పాటు అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గౌడ్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ చెక్కిళ్ల మధుసూదన్‌గౌడ్, గౌడ్స్ బిజినెస్ నెట్‌వర్క్ ప్రెసిడెంట్ చీకటి ప్రభాకర్‌గౌడ్, గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంగా సదానందంగౌడ్, గోపా ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎలమకంటి వీరయ్యగౌడ్, మహేశ్‌గౌడ్, భవానీ గౌడ్, పగడాల లక్ష్మణ్‌గౌడ్, అమర్‌నాథ్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, రాజుగౌడ్, పవన్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, విజయ్‌కాంత్‌గౌడ్, నరేశ్‌గౌడ్, శ్వేతాగౌడ్, మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'పైఅధికారులతో మాట్లాడి చెప్తా'

నీరా కేఫ్ భవనంలో గౌడ ప్రతిమలు తొలగించి, చెట్లు నరికేసి, లేవ్‌వ్యూ అనే పేర్లతో ఫుడ్‌కోర్టు బోర్డులు పెట్టి, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన శంకర్‌రెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని గౌడ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సెక్రటేరియట్ పోలీస్‌స్టేషన్‌లో శంకర్‌రెడ్డిపై ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్తే ఎస్‌హెచ్‌వో బుర్ర చిట్టి ఫిర్యాదు తీసుకోలేదని వారు తెలిపారు. 'పై అధికారులను అడిగి, వారితో మాట్లాడి చెప్తా' అంటూ తమను బయటికి పంపారని చెప్పారు. కనీసం ఫిర్యాదు ఇచ్చినట్టు ఫొటోలకు కూడా అవకాశం ఇవ్వకుండా, తమ ఫోన్లను లోనికి అనుమతించలేదని తెలిపారు. దీని వెనుక పెద్దల హస్తం ఉన్నదని గౌడ సంఘాల నేతలు అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు శంకర్‌రెడ్డిపై కేసు నమోదు చేసే వరకు వెనుకాడేదిలేదని గౌడ సంఘాల నేతలు తేల్చిచెప్పారు.

ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు జీతాలివ్వరా?

- నెలల తరబడి జీతం ఇవ్వకుండా పనిచేయించడం బానిసత్వం
- బీఆర్‌ఎస్ నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు జీతాలు ఇవ్వకపోవడంపై బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. నెలల తరబడి పనులు చేయించుకుంటూ తగిన వేతనం ఇవ్వకపోవడం ముమ్మాటికీ బానిసత్వానికి సమానమని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన పూర్తిగా విఫలమైందని ఆయన ఎక్స్ వేదికగా విమర్శించారు. 'కొత్తగా నియామకమైన ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు పోస్టింగ్‌లు ఇవ్వలేదు. ఏడాది కాలంగా జీతాలు లేకుండా వేరే స్టేషన్‌లో అటాచ్‌మెంట్‌పై పనిచేస్తున్నారు. జీతం లేకుండా పనిచేయడం బానిసత్వానికి సమానం. ట్రెజరీ నుంచి జీతాలు తీసుకోవడానికి ప్రభుత్వ ఉత్తర్వును సూపర్‌న్యూమరీ పోస్టులకు ఇచ్చారు. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనడానికి అధికారులెవరూ ఆసక్తి చూపడంలేదు. ఎక్సైజ్ శాఖకు రూ.10,000 కోట్ల ఆదాయం వస్తున్నది. అయినా సిబ్బందికి జీతాలు చెల్లించడం లేదు. ముఖ్యమంత్రి, ఎక్సైజ్ మంత్రి ఈ సమస్యను పరిష్కరించడంలో ఆసక్తి చూపడం లేదు. ఎందుకంటే వారు భూకబ్జా ద్వారా తమ వ్యక్తిగత సంపదను పెంచుకోవడంలో బిజీగా ఉన్నారు' అంటూ 'ఆరు నెలలైనా జీతాల్లేవు' అంటూ 'నమస్తే తెలంగాణ' రాసిన వార్తా కథనాన్ని పోస్ట్‌కు అటాచ్ చేశారు.

సీఎంకు విన్నవించినా ప్రజాభవన్‌కు పరుగెత్తాల్సిందే!

- కేపీహెచ్‌బీలో తాగునీటి ఇబ్బంది
- వనపర్తి వెళ్లి సీఎంకు విన్నపాలు
- ప్రజాభవన్‌కే వెళ్లాలన్న రేవంత్‌రెడ్డి
- ఫిర్యాదు చేసిన చోటికే అర్జీలతో మళ్లీ క్యూ కట్టిన బాధితులు
- ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేత

తాగునీటి కోసం ప్రజాభవన్‌లో ధర్నా చేస్తున్న రంగారెడ్డి జిల్లా బండ్లగూడజాగీర్ వాసులు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 8: కూకట్‌పల్లి నియోజకవర్గం.. హైదరాబాద్‌లో అత్యంత జన సమ్మర్ధం ఉండే ప్రాంతం. ఆసియాలోనే అతి పెద్దదైన కాలనీలో తాగునీటి సమస్య తలెత్తింది. దూప తీర్చుకునేందుకు చుక్కనీరు లేని పరిస్థితి ఏర్పడింది. అధికారుల నుంచి ప్రజాప్రతినిధుల వరకు ఎంత మందికి మొరపెట్టుకున్నా వారి సమస్య పరిష్కారం కాలేదు. ఇక లాభం లేదనుకొని నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించాలని నిశ్చయించుకున్నారు. అలా చేస్తేనే తమ సమస్య పరిష్కారమవుతుందని భావించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించిన గుమ్మడి నర్సయ్యకే ప్యాలెస్‌లోకి అనుమతి ఇవ్వలేదు. ఇక తమలాంటి సామాన్యులను ప్యాలెస్ దరిదాపుల్లోకి కూడా రానివ్వరని వారికి అర్థమైంది. ఎట్టకేలకు వనపర్తి జిల్లా కేంద్రంలో ఓ కార్యక్రమానికి సీఎం వెళ్తున్నారని వారు తెలుసుకున్నారు. కాలనీకి చెందిన విమలజ్యోతి అనే గృహిణి ద్వారా వనపర్తికి వెళ్లి మరీ కేపీహెచ్‌బీ తాగునీటి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. తమ దాహార్తిని తీర్చాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఏ మాత్రం లెక్కచేయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాభవన్‌కు వెళ్లి వినతి పత్రం ఇవ్వాలని కులాసాగా చెప్పారు.

సమస్య మళ్లీ మొదటికి

ఇప్పటికే అధికారులు మొదలుకొని ప్రజాప్రతినిధుల వరకు, స్థానిక కార్యాలయాలు మొదలుకొని ప్రజాభవన్ వరకు వినతిపత్రాలు ఇచ్చిన వారు మళ్లీ అక్కడికే వెళ్లాలా? అని నిశ్చేష్టులయ్యారు. అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని నేరుగా ముఖ్యమంత్రికే ఫిర్యాదు చేస్తే, క్షణాల్లో తమ సమస్య పరిష్కారమవుతుందని భావించిన కాలనీవాసులు రేవంత్‌రెడ్డి చెప్పిన సమాధానం విని ఆశ్చర్యపోయారు. ఒక్క ఫోన్ చేసి, నిమిషాల్లో పరిష్కరించాల్సిన సమస్యను మళ్లీ మొదటికి తెచ్చారని మండిపడ్డారు. చేసేదేమీ లేక శుక్రవారం ప్రజాభవన్‌కు వెళ్లారు. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి వినతిపత్రం అందించారు. కాలనీ వాసుల ఫిర్యాదుతో జలమండలి అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. నివేదిక సిద్ధం చేసి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కేపీహెచ్‌బీ కాలనీ తాగునీటి సమస్య వనపర్తికి వెళ్లి అక్కడి నుంచి బేగంపేటలోని ప్రజాభవన్‌కు చేరింది.

తాగునీటి కష్టాలు షురూ

హైదరాబాద్ నగరంలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. ఎండలు పెరగడం, భూగర్భ జలాలు అడుగంటుతుండటంతో నగరంలోని అనేక కాలనీలు నీటిఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. చాలాచోట్ల తక్కువ సమయం నీళ్లు సరఫరా చేస్తుండటం, లోప్రెజర్ వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటిలో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ ఒకటి. ఈ కాలనీలో గతంలో గంటకు పైగా హైప్రెజర్‌తో నీటిని వదిలేవారు. కానీ, కొన్ని రోజులుగా 30-40 నిమిషాలు మాత్రమే వదులుతున్నారు. అది కూడా లోప్రెజర్‌తో సరఫరా చేస్తున్నారు. ఇండ్లల్లోని బోర్లు ఎండిపోవడంతో నల్లా నీళ్లు సరిపోక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన నీళ్లను సరఫరా చేయడం తప్ప తామేమీ చేయలేమని జలమండలి అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం దృష్టికి వారు తమ సమస్యను తీసుకువెళ్లారు. ప్రజాభవన్‌లో వినతి పత్రం ఇచ్చారు. అధికారుల ఆదేశాల మేరకు జలమండలి అధికారులు కాలనీని పరిశీలించారు. పది రోజుల్లో నివేదిక సమర్పిస్తామని అధికారులు చెప్పినట్టు కాలనీ సంఘం జనరల్ సెక్రటరీ లక్ష్మారెడ్డి తెలిపారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

- ★రెడ్డి:27 Yrs, 6'1", Engineering, Data Engineer, 160K P/A, 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
- ★పద్మశాలి:32 Yrs, 5'7", MS, SWE USA, 120K P/A గల వరుడికి వధువు కావలెను. 9246960888
- ★మున్నూరుకాపు:29 Yrs, 6 Ft, B.Tech., SWE, 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
- ★గౌడ్స్:31 Yrs, 5'6", B.Tech, SWE, 11 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9010051444
- ★గంగపుత్ర:27 Yrs, 5'7", B.Tech, SWE, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
- ★ముదిరాజ్:30 Yrs, 5'11", B.Tech., Manager, 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
- ★నాయీబ్రాహ్మిన్స్: 30 Yrs, 5'6', MS, SWE, 8 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
- ★యాదవ:30 Yrs, 6 Ft, B.Tech., SWE, 13 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888
- ★SC-మాల: 30 Yrs, 5'7", B.Tech., SWE, 2 Lakhs P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599
- ★SC-మాదిగ: 30 Yrs, 5'7", B.Tech., Central Government, 60,000 P/M, గల వరునికి తగిన వధువు కావలెను. 9010051444

వరుడు కావలెను

- ★రెడ్డి:26 Yrs, 5'4", B.Tech., SWE, 8.5 Lakhs P/A, గల వధువుకి Well Settled వరుడు కావలెను. 9701960229
- ★పద్మశాలి:26 Yrs, 5'6", B.Tech., SWE, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
- ★మున్నూరుకాపు: 27 Yrs, 5'6", B.Tech, MS, SWE, USA, 90 K P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
- ★గౌడ్స్:28 Yrs, 5'2", B.Tech., SWE, 5 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444
- ★గంగపుత్ర:27 Yrs, 5'3", B.Tech, MBA, Manager, 12 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
- ★CASTE NO BAR: 30 Yrs, 5'3", MS, SWE, USA, 100K P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
- ★ముదిరాజ్:27 Yrs, 5'7", B.Tech., SWE, 35,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
- ★నాయీబ్రాహ్మిన్స్: 27 Yrs, 5'2", B.Tech., SWE, 5 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
- ★SC-మాదిగ:30 Yrs, 5'2", B.Tech SWE, 30,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
- ★గౌడ్-2nd Match:30 Yrs, 5'3" B.Tech., SWE, 70 K P/M గల వధువుకి వరుడు కావలెను. 9010051444

VIP'S MP REDDY MATRIMONY
30 సంవత్సరముల అనుభవం గల సంస్థ
రెడ్డి:డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బిజినెస్, ప్రైవేట్ జాబ్స్ మరియు దేశ, విదేశ వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి. ఫాస్ట్ సెటిల్‌మెంట్.



CONTACT: M.P. REDDY Executive Service
94 93 93 93 93
Head Office: Banjara Hills, Road No.2, Near TV9

వధువు కావలెను
★రెడ్డి: లేట్ మ్యారేజ్, 42 Yrs, 5'6", Hyd, Pvt. Job, వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 9110710354

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857